తీన్మార్
తెలుగు దినపత్రిక

# చరిత్ర పాఠాల తొలగింపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం (ఎన్ఇపి) జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు చేస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యా కోర్సులలో ఎన్ఇపి అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవిచూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇదిలావుండగా సిలబస్‌లో, పాఠ్యాంశాలలో కూడా కేంద్రం జోక్యం పెరుగుతున్నది. తాజాగా 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి పన్నెండవ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. సరిగ్గా కోవిడ్ విపత్తు సమయంలో, వ్యవస్థలేవీ పని చేయలేని విపత్కాల పరిస్థితులలతో కేంద్ర ప్రభుత్వం ఎన్ఇపి అమలుకు పూనుకుంది. విద్యా సంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30 శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. 'వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021 లోని సిలబస్‌ను తగ్గించేటపుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగా లేదు. పాలకుల భావజాల వ్యాప్తికి అడ్డం కిగా వున్న పాఠ్యాంశాలను తొలగించారు. కోవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకుని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాను విడుదల చేసినపుడు అది అమలైతే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవి నేడు విద్యా రంగంలో జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వాలు, ఆహార భద్రత, పర్యావరణం, పంచవర్ష ప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజ వనరులు, భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు, రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ కాలంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగ వివక్ష, పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటివి తొలగించారు. ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో మహాత్మా గాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను తొలగించారు. ప్రధానంగా తొలగించిన అంశాలివి. 1. థీమ్స్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ పార్ట్–2 (16వ, 17వ శతాబ్దాలకు సంబంధించినది) 2. పదకొండవ తరగతిలో సెంట్రల్ ఇస్లామిక్ ల్యాండ్స్, సంస్కృతుల ఘర్షణ 3. పన్నెండవ తరగతి పౌరశాస్త్రంలో స్వాతంత్ర్యం నుండి భారత రాజకీయాలలో ప్రసిద్ధ ఉద్యమాల వరకు 4. పన్నెండవ తరగతి పొలిటికల్ సైన్స్ పాఠ్యపుస్తకం నుంచి గాంధీజీ హత్యానంతరం ఆర్ఎస్ఎస్ పై విధించిన నిషేధానికి సంబంధించిన కొన్ని పేరాలనూ, అలాగే హిందూ–ముస్లిం ఐక్యతకు గాంధీ చేపట్టిన కృషికి సంబంధించిన కొన్ని పేరాలను కూడా తొలగించారు. 5. గతేడాది కర్ణాటక పాఠ్యపుస్తకాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ పాఠ్యాంశాన్ని తొలగించారు. 6. సంఘసంస్కర్తలు పెరియార్, నారాయణ గురు, బసవడు వంటి ప్రముఖుల పాఠాలను తొలగించారు. 7. పాఠ్యాంశాలే కాదు. సిబిఎస్ఇ సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలలో 'గుజరాత్‌లో ముస్లింలపై దాడులు ఎవరు చేశారు?' వంటి ప్రశ్నలు దేనికి సంకేతాలు? జాతీయోద్యమ కాలంలో లౌకిక, ప్రజాస్వామ్యం, సార్వత్రిక విద్యకు డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యం చేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘ సంస్కరణల ఉద్యమాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీశాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తు లు, సంఘాలు, వ్యక్తులు, సంస్కర్తలు ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మన దేశ చరిత్ర మన బాలలకు, భావి పౌరులకు అవసరం లేదా? ప్రాణాలకు వెరవకుండా భగత్‌సింగ్ చేసిన అద్భుతమైన పోరాటం, త్యాగం దేశ ప్రజలను కదిలించింది. క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ ఉద్యమం వంటివి లక్షోపలక్షలుగా యువతను, లాయర్లను, ప్రజలను, విద్యార్థులను జాతీయోద్యమం లోకి ఆకర్షించాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశవిభజనకు కుట్ర పన్నిన ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థల చర్యలను అంగీకరించని గాంధీజీ మత సామరస్యం కోసం హిందూ–ముస్లిం భాయిభాయి అంటూ విస్తృతంగా పర్యటించాడు. ఇవి నచ్చని హిందూత్వ శక్తులకు ప్రతినిధి అయిన గాడ్సే.. .మహాత్ముడిని హత్య చేశాడు. మత రాజ్యం కోసం అవసరమైన ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయీకరణలో భాగంగా ఉద్దేశ పూర్వకంగానే ఎన్ఇపి ద్వారా గాంధీజీకి సంబంధించిన చరిత్ర ఘట్టాలను తొలగిస్తున్నది. ఎన్ఇపి అమలు కాకముందు పరిస్థితికి, అమలవుతున్న తరువాత పరిస్థితికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. నేడు కేంద్రం లోని పాలకుల విధానాలకు అనుగుణంగా ప్రజలందరికీ ఒకే భావజాలాన్ని గరిపే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపి లో కొన్నిటిని చొప్పించారు. విద్య చోదకశక్తి గనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేక చర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు, సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలు మొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్లను తొలగించారు. వారిస్థానంలో పాంచజన్య పత్రిక ఎడిటర్లను నియమించారు. భారతీయ పరిశోధన సంస్థ అధ్యక్షులుగా ఆర్ఎస్ఎస్ అధినేతలను నియమించారు. జెఎన్‌యు, బెనారస్, జైపూర్ యూనివర్సిటీలలో మత సంస్థలు అల్లర్లు సృష్టించాయి. ఈ విధంగా చూస్తే ఏక పరీక్షా విధానం, ఏక సిలబస్, సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీకరణలు, సెమిస్టర్ విధానం, నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్‌లో మార్పులు వంటి వాటితో భారత విద్యారంగం ప్రమాదకరమైన పరిస్థితిలో పడింది.

# తిరునగరి శ్రీనివాస్ కు డాక్టరేట్ ప్రదానం




ఆలేర్ టౌన్, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణానికి చెందిన తిరునగరి శ్రీనివాస్ హైదరాబాదులో మంగళవారం సాయంత్రం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత, అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్ చేతుల మీదుగా శ్రీనివాస్ డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్యం పై 'సినారె కవిత్వంలో ప్రయోగాలు– ప్రతీకలు' అన్న అంశంపై సమగ్ర అధ్యయనంతో కూడిన పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి సీనియర్ ప్రొఫెసర్ ఎన్. ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో పూర్తిచేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు ఈ డాక్టరేట్ లభించింది. శ్రీనివాస్ తన రచనలను పుస్తకాలుగా కూడా ప్రచురించారు. ప్రభుత్వంతో పాటు పలు ప్రముఖ సంస్థల నుండి అనేక అవార్డులను కూడా అందుకున్నారు. ఉస్మానియా స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకున్న శ్రీనివాస్ ను పలువురు ఆచార్యులతో పాటు విద్య, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక సేవా రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

# వడ్డెర ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**– వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి వడ్డే ఈశ్వర్**



పెబ్బేరు, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో నవంబర్ 5న నిర్వహించే వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి వడ్డే ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య తో కలసి బుధవారం పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల్లో వడ్డెర సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. జాతీయ కార్యదర్శి ఈశ్వర్ మట్లాడుతూ నవంబర్ 5 తేదీ వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డెరల హక్కులు, న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. వడ్డెర కుల బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కోశాధికారి అమ్మపల్లి ఈశ్వర్, వనపర్తి పట్టణ అధ్యక్షులు గోపాల్, పెబ్బేరు మండల అధ్యక్షులు డి.ఆంజనేయులు, ఎంపీటీసీ రాధా యాదగిరి, నాయకులు బలరాం, రాజు, శ్రీను, శరవంద, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**– కొత్తగూడెం గ్రామానికి చెందిన 25 కుటుంబాల నుండి చేరికలు**
**– పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వేముల వీరేశం**
**– బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన**







నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గం, రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన 25 కుటుంబాలకి చెందిన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో పార్టీలో చేరారు. ఈ చేరికలు సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు శంబాల వేంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రెడ్డి సంఘం మండల అధ్యక్షులు దేవిరెడ్డి సత్తిరెడ్డి అధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షురాలు అంజమ్మ, కో–ఆప్షన్ సభ్యులు ఏనుగు కృష్ణారెడ్డి, నాయకులు నీల మహేష్, గుడిపల్లి నర్సిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ఏనుగు జోగి రెడ్డి, శంభాల కిష్టయ్య, చిల్లర మహేష్, శంభాల ఆంజనేయులు, బత్తుల శంకరయ్య, శంబాల రాజు, ఎటెల్లి బిక్షపతి, బత్తుల గోపాల్, బత్తుల వెంకటేశం, బద్దం శ్రీరాములు, బత్తుల వెంకటేశం, పిట్టల మహేష్, జవ్వాజి సురేష్, అంబటి పవన్, అంబటి నవీన్, నల్లబాల శరత్, నీల కిరణ్, బత్తుల శివ లకు కాంగ్రెస్ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ముచ్చర్ల రమేష్ ను పరామర్శించిన మాజీ సర్పంచ్ రాజునాయక్

**– వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/– రూపాయల ఆర్థిక సహాయం**



యాచారం, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నందివనపర్తి గ్రామానికి చెందిన ముచర్ల రమేష్ గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ స్తంభం పై నుండి కింద పడి గాయప డాడు.స్థానికుల ద్వార విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ రమేష్ ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/– రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. సహాయం చేసిన రాజునాయక్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కొండాపురం జంగయ్య, నిట్టి బీరప్ప, మల్లేపల్లి ప్రభాకర్, ముచర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో పలువురి చేరిక




ఇబ్రహీంపట్నం, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిజెపి లో చేరే వారి సంఖ్య రోజు రోజు కి పెరుగుతుంది. బాచారం గ్రామం లో ఉన్న వివిధ పార్టీల నాయకులు నరేంద్ర మోడీ దేశ కోసం వివిధ అభివృద్ధి పథకాలు దేశ అభివృదే ధ్యేయంగా పాటుపడుతున్న విధానాన్ని చూసి బీజేపీ పార్టీ కి ఆకర్షితులై తెలంగాణలో కాషాయ జెండాని ఎగరవేయడమే లక్ష్యంగా మేమంతా కలిసి కంకణ బాధులై పని చేస్తామని ముందుకు వచ్చారు. బాచారం యువ నాయకులు రాజేష్ యాదవ్, నగేష్, మల్లేష్, ప్రభాకర్, ప్రశాంత్, బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఆద్వర్యంలో పార్టీ లో చేరారు. బిజెపి లో చేరిన వారిని నోముల దయానంద్ గౌడ్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇబ్రహీంపట్నం గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ యొక్క కార్యక్రమములో లో బీజేపీ సీనియర్ నాయకులు బీఎస్ పాపయ్య, బీజేవైఏం అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు కట్ట సాయికిరణ్ గౌడ్, బీజేవైఏం మండల కార్యదర్శి ఆరుట్ల సాయి కిరణ్ ముదిరాజ్ ఉన్నారు.

# 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**– రిటర్నింగ్ ఎన్నికల అధికారి వీరారెడ్డి**

ఆలేరు టౌన్, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ ఈనెల మూడవ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి సమావేశమయ్యారు. నామినేషన్ ప్రక్రియతో పాటు జతపరచాల్సిన పత్రాలు, నామినేషన్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈనెల మూడు నుంచి పదవ తారీకు వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా సమస్యలు పరిష్కరించాలి



గద్వాల: వివిధ వర్గాల ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎంవీ రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్ఏలకు గతంలో ఇచ్చిన హామీల ను అమలు చేయాలని, ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏల న్యాయమైన డిమాండ్లకు ఆమోదం తెలపాలని కోరారు. విద్యుత్ కార్మికుల సమస్య లపై చర్చకు అవకాశం లేకుండా బెదిరింపులకు పాల్పడి సమ్మె విరమణ ఒప్పందంపై సంతకాలు చేయించడం దుర్మార్గమన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య విబేధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు జరుగుతున్న ప్రయ త్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రిజర్వాయర్ల కింద ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ఆర్అండ్ఆర్ కేంద్రాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ కార్యదర్శి వెంకటస్వామి, ఈదన్న, దేవదాసు, జి.రాజు, మద్దిలేటి, ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

# ఓటరు తొలగింపు పకడ్బందీగా చేపట్టాలి



నారాయణపేట: గత ఏడాది ఎన్నికల ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్లను మరోసారి పరిశీలించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు.ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫొటోలు, ఒకే ఓటరు వేరువేరు చోట్ల నమోదై ఉంటే, ఒకటి కంటే ఎక్కువ కల్గినవి, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాల్లో నివాసమున్న వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తే వారి పేర్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పేర్ల తొలగింపులో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మరణించిన ఓటర్ల పేర్లు తొలగించేందుకు మరణ ధ్రువీకరణ పత్రం ఫారం 7ను పరిశీలించి పార్టీ నాయకులుకు అందించాలని సూచించారు. ఫారం 6 కొత్త ఓటర్ల నమోదుకై 6ఏ ఎన్ఆర్ఐ ఓటర్ల నమోదు కోసం, 7ని డిలిట్ చేసేందుకు, 8ని చేర్పులు, మార్పుల కోసం, పుట్టిన తేదీ నమోదు కోసం వినియోగించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో రాంచందర్, తహసీల్దార్ దానయ్య, డీటీ మధుసూదన్ పాల్గొన్నారు.

## పోలీసులు సమయపాలన పాటించాలి

మక్తల్ : పోలీసులు సమయపాలన పాటించాలని డీఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు.మక్తల్ పోలీస్ స్టేషన్‌తో పాటు మరికల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎస్‌హెచ్‌వో పోలీస్ స్టేషన్‌లో ప్రతీ రోజు ఉదయం 9 గంటలకు తీసుకునే రోల్‌ని, నిర్వహించే విధుల జనరల్ డైరీ ఎంట్రీ, లాకప్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. యూనిఫామ్ నీట్‌టర్న్ అవుట్ కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే డయల్ 100 కాల్స్ బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. పోయిన సెల్‌ఫోన్ గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సీఈఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐలు సీతయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐలు పర్వతాలు, హరిప్రసాద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరిండెంట్ ను కలిసిన పరిటాల రవి కుమార్ గౌడ్

- గౌడ కులస్తుల సమస్యలపై చర్చ
- లైసెన్స్ లు ఇబ్బందులు లేకుండా జారీ చేయాలి
- ఎక్స్ గ్రేషీయా తొందరగా లబ్ధిదారులకు అందజేయాలి



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు దృష్టి సారించాలని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ను సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. అనంతరం అధికారులతో సమస్యల గురించి చర్చిస్తూ, గౌడులకీ జారీ చేసే లైసెన్స్ ల విషయం లో ఎలాంటి బేధాలు, ఇబ్బందులు లేకుండా చూడాలని, దురదృష్ట్యావశాత్తూ ఎవరైనా తాడి చెట్టు మీద నుండి కింద పడి మరణించిన, గాయాలైన వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్ గ్రేషియా డబ్బులు తొందరగా వారి కుటుంబాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గౌడు ల కుటుంబాలు రెక్కాడితే గానీ డొక్కాడని స్థితిలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని అంతటి తాడి చెట్టు ఎక్కడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సేఫ్టీ మోకులు అందజేయాలని కోరారు.





ఈ కార్యక్రమంలో సుధగాని శంకరయ్య గౌడ్, ర్యాగటి స్వామి గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆనంద్ గౌడ్, సుధగాని కృష్ణ మూర్తి గౌడ్, ఎరుకల చక్రపాణి గౌడ్, పల్సం నరేందర్ గౌడ్, తోర్పునూరి ఉదయ్ కిరణ్ గౌడ్, యామగాని నర్సింహా గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, సుధగాని నర్సింహా గౌడ్, వీరమల్ల రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నేలరాలిన రెగటి మత్స్యగిరి అనే గీతా కార్మికుడు

- తీవ్ర గాయాలు... చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు
- పరామర్శించిన జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్
- ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి డిమాండ్
- సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పరిటాల





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): జిల్లాలో ఓ గీతా కార్మికుడు నేరాలిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఆత్మకూర్ (ఎం) మండలం, రాఘవపురం గ్రామానికి చెందిన రెగటి మత్స్యగిరి అనే గీతా కార్మికుడు కుల వృత్తి లో భాగంగా రోజు వారిగానే ఉదయం పూట మోకు, ముస్తాదు ధరించి ఇంటి నుండి బయలుదేరడం జరిగింది. దురదృష్టవశాత్తు విధి బాగాలేక ప్రమాద వశాత్తూ తాడి చెట్టు మీద నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ వెంటనే హుటాహుటిన ఆసుపత్రి కి చేరుకుని పరామర్శించి, అతని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తులు ఇలా తాడి చెట్టు మీద నుండి కింద పడిన గీతా కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గీత కార్మికుడికి ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారం ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని భువనగిరి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ నవీన్ కుమార్ ను కలసి, సమస్య వివరించి, చర్చించి వెంటనే వారి కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారి స్పందించి వీరికి ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారం కోసం సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పరిటాల మాట్లాడుతూ జిల్లాలో ఏ గౌడ సోదరుడకి సమస్య వచ్చినా, తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగడానికి నేను ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధగాని శంకరయ్య గౌడ్, ర్యాగటి స్వామి గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆనంద్ గౌడ్, సుధగాని కృష్ణ మూర్తి గౌడ్, ఎరుకల చక్రపాణి గౌడ్, పల్సం నరేందర్ గౌడ్, తోర్పునూరి ఉదయ్ కిరణ్ గౌడ్, యామగాని నర్సింహా గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, సుధగాని నర్సింహా గౌడ్, వీరమల్ల రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిరెడ్డికే నా మద్దతు మాజీ ఏమ్మెల్యే కొండిగారి రాములు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ను అద్దంలా అభివృద్ధి చేసిన ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కే నా మద్దతు అనీ మాజీ ఏమ్మెల్యే కొండిగారి రాములు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 12,13 వార్డులల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు బిఆర్ఏస్ ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన 24గంటల విద్యుత్, రోడ్లు, మిషన్ భగీరథ ద్వార త్రాగునీరు, నీరుపేద కుటుంబంలోని ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్, దళిత బందు, రైతు బందులాంటి పథకాలు అద్భుతంగా ఉన్నాయి అన్నారు. ఈ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు అని అన్నారు. ప్రజల్లో ఉ ండి ప్రజల సమస్యలు తీర్చే వ్యక్తి కిషన్ రెడ్డి అని,ప్రజలు కోరేది అభివృద్ధి సంక్షేమం ఈ రెండు ప్రజలకు చేరాయి ఎవరు ఎన్ని ప్రయాత్నాలు చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో ఎప్పుడో గెలుపొందారన్నారు. ఈ యొక్క కార్యక్రమములో వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, వార్డు ఇంచ్చార్జ్ ఆకుల సురేష్, కౌన్సిలర్ మోహన్ నాయక్, బిఆర్ఏస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువ నాయకులు జెర్కొని రాజు, సీనియర్ నాయకులు వేణు గోపాల్, మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శంఖర్ నాయక్, వినోద్ వార్డు అధ్యక్షులు కొండిగారి త్రిలోక్ కుమార్, రాందాస్, శ్రీకాంత్ యాదవ్ మల్లేష్, దయాచారి, వేంకటేష్, ఆకుల నర్సింగ్, రవి, కుమార్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ






రాజాపేట, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రచారంలో భాగంగా బుధవారం రాజాపేట మండలం జాల గ్రామం నుండి మండల సీనియర్ నాయకులు ఠాగూర్ ప్రమోద్ సింగ్ ఆధ్వర్యంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు మద్దతు తెలుపుతూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ రాజాపేట నుండి యాదగిరిగుట్ట యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పాదాల వద్దకు చేరుకుని 101 కొబ్బరికాయలు కొట్టి సునీత మహేందర్రెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ప్రవీణ్, సంధిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, ఎర్రగోగుల జశ్వంత్, బిడిద వీరేశం, బిల్లకూరు రాజు, కొండం మహేందర్ రెడ్డి, బీకాం సింగ్, గంధమల్ల సురేష్, గ్రామ యువత, మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మరింత ఉపందుకున్న చేరికలు

- హస్తం పార్టీ లో చేరికలతో బేజార్ అవుతున్న టిఆర్ఎస్ పార్టీ
- పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు
- ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి





ఇబ్రహీంపట్నం, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు మరింత ఉ పంధుకున్నాయి. మంచాల మండలం ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్ ముదిరాజ్, బోడకొండ సర్పంచ్ బిచ్చు నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు హున్న నాయక్,మాజీ సర్పంచ్ వీరేష్ గౌడ్, ఆనంద్, మాజీ ఎంపిటిసి రాములు, లాలా గారి శ్రీకాంత్, ఉద్యమ కారుడు మార సురేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు సలాం తో పాటు 500 మంది టీపీసీసీ ఉపాధ్యక్షులు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 2 వ కౌన్సిలర్ నీళ్ల భాను బాబు, నాయకులు దారు రాఘవేంద్రరావు, అమీర్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆడాల గణేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండలం మజీద్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోర్పునూరి జగన్ గౌడ్ తో పాటు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీర్లగూడ గ్రామం నుండి పలువురు, తుర్క యంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్ తో పాటు 150మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇంజాపూర్ గ్రామం నుండి పలువురు యువకులు, ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామం నుండి బత్తుల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాచారం మండలం, అయ్యవారిగూడెం గ్రామ ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్, వార్డు సభ్యులు కొప్పు అంజయ్య, ఉప్పు యాదగిరి తోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాచారం మండలం, చౌదరిపల్లి గ్రామం నుండి ఉప సర్పంచ్ లక్ష్మీ దాస్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. యాచారం మండలం నజ్జకిసింగారం గ్రామం నుండి పలువురు చేరారు. మంచాల మండలం, బండలేమురు గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాశం లక్ష్మీపతి గౌడ్ వారి నివాసంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దలు మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేసారు.

# రైతు బిడ్డను గెలిపిద్దాం

- వ్యవసాయనికి పెద్దపీట వేసింది తెలంగాణ ప్రభుత్వం
- నాచహల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని





వనపర్తి టౌన్, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థికంగా ఎదిగినప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకంతో అనుక్షణం తపన పడే తెలంగాణ ప్రభుత్వం, రైతు బిడ్డ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలిపించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని ప్రజలను కోరారు. బుధవారం ఉదయం నాచహల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంను మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అందులో ముఖ్య పాత్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పంట పెట్టుబడుల కోసం రైతు బంధు పథకంను అమలుచేయడం తో పాటు రెండు విడతల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వారు వివరించారు. రైతుల పక్షాన నిలబడే రైతు నాయకుడు మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రావు, రఘువర్ధన్ రెడ్డి, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, ఎంపిటిసి ధర్మానాయక్, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, రైతు బంధు అధ్యక్షులు నరసింహ, నాయకులు మాధవరెడ్డి, శివన్న, వెంకటయ్య, నరసింహ, సతీష్ గౌడ్, శేఖర్, వెంకటేష్, వెంకటేష్, సురేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్... టిడిపి శ్రేణుల సంబరాలు

- నాయకులు పార్టీ మారిన టిడిపిలోనే కొనసాగుతాం
- టిడిపి సీనియర్ నాయకులు



వనపర్తి టౌన్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల పెద్దమందడి, అడ్డాకుల, ఖిల్లా ఘనపూర్ మండలాల , దేవరకద్ర నియోజకవర్గ టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు జైలు నుండి విడుదలైన సందర్భంగా టిడిపి నాయకులు స్వీట్లు పంచుతూ సంతోషం వ్యక్తం చేశారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందని వారు అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన న్యాయ పోరాటం చేస్తామని, సుప్రీంకోర్టులో కూడా చంద్ర బాబుకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు జైలు నుండి విడుదలై మొదటిసారిగా మాట్లాడుతూ నేను ఏమి తప్పు చేయలేదు, ఎవరిని తప్పు చేయనీయను అని అన్నారని వారు గుర్తు చేస్తూ, చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. నాయకులు పార్టీ మారిన కార్యకర్తలు టిడిపికి అండగా ఉంటామని, అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వారు పేర్కొన్నారు. త్వరలోనే అధినేతను కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఏపార్టీకి మద్దతు ఇవ్వాలో అధినేత సూచన ప్రకారం నడుచుకుంటామని అన్నారు. తెలంగాణలో టిడిపి బలంగా ఉందని కార్యకర్తలు టిడిపిలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజారెడ్డి ఐటిడి పి రాష్ట్ర కార్యదర్శి పెద్దమందడి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గుడిబండ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఘణపూర్ యాదయ్యా, జగతిపల్లి ఉసేన్, కరుణాకర్ రెడ్డి, వెంకటస్వామి, కన్మనుర్ వెంకటేష్, బలీదిపల్లీ మొలయ్యా, కురుమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

నర్సాపూర్, : గ్రామీణా ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. వాటిని ఆర్భాటంగా ప్రా రంభించినా... యువకులు, పిల్లలకు ఆడుకోవడానికి అనువుగా వాటిని తీర్చిదిద్దక పోవడం వల్ల రూ.లక్షలు వెచ్చించినా ప్రయోజనం లేకుండాపోయింది. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. నర్సాపూర్ డివిజన్ పరిధిలో నర్సాపూర్, కౌడిపల్లి, కొల్చారం, శివ్వంపేట, చిల్పచెడ్ మండలాల పరిధిలో మొత్తం 140 పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయతీ పరిధిలో ఏడాది క్రితమే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. క్రీడాప్రాంగణం కోసం ఎకరం స్థలం ప్రత్యేకంగా కేటాయించి అందులోవాలీబాల్, కబడ్డీ, ఖోఖోతో పాటు వ్యాయామం చేయడానికి అనువుగా సౌకర్యాలు కల్పించారు. అయితే డివిజన్ పరిధిలో చాలా చోట్ల క్రీడాప్రాంగణానికి స్థలం కేటాయించి బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. చాలా క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు కల్పించకపోవడంతో పాటు కొన్ని చోట్ల గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు. హడావిడిగా ఏర్పాటు చేసి ఇప్పుడు ఎవరూ పట్టించుకోకుండా ఉండటంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన ఫలితం లేకుండాపోయింది. కాగా నర్సాపూర్ పట్టణంలో మూడు క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేస్తామని చెప్పి,ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేశారు. అది కూడా వివాదస్పదంగా మారింది. మండల పరిషత్ పరిధిలోని స్థలంలో క్రీడాప్రాం గణం ఏర్పాటు చేయడంతో ఆ స్థలం తమ పరిధిలోనిదని అక్కడ ఎలా ఏర్పాటు చేస్తారని ఎంపీపీ, మండల పరిషత్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్డీవోకు కూడా ఫిర్యాదు చేశారు. మండల పరిషత్‌కు చెందినదిగా పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేశారు. ఆ స్థలం ప్రస్తుతం క్రీడాప్రాంగణానికి ఉపయోగపడకుండా వాహనాలకు పార్కింగ్ స్థలంగా మారిపోయింది.

# ప్రతి ఒక్కరు దీవించండి పెద్ద జీతగాడిలా పని చేస్తా

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన 500 మంది నాయకులు కార్యకర్తలు**

**- వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం**





వనపర్తి టౌన్, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 500 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుడిమేగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో అవినీతి పాలనను అంతం చేసేందుకు ముందుకు వచ్చిన తనకు ప్రతి ఒక్కరు ఓటు వేసి దీవించాలని, మీ ఓట్లతో అధికారంలోకి వస్తే మీకోసం పెద్ద జీతగాడిలా పనిచేస్తానని వనపర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మెఘా రెడ్డి పేర్కొన్నారు. కొల్లాపూర్ 2009 తొమ్మిదిలో డిపాజిట్ రాని వ్యక్తి నేడు వనపర్తిలో నాకంటే పెద్ద నాయకుడు లేడంటూ చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. 2014 ప్రచారంలో కాంగ్రెస్, టిడిపిలో ఉన్న నాయకులు ముసలి ఎద్దులు అని వారికి ఓటు వేసి ప్రయోజనం లేదని ఆయన ప్రచారం చేశారన్నారు. తనను గెలిపించాలని కోరడంతో ఆయన అభివృద్ధి చేస్తారని నమ్మిన వనపర్తి నియోజకవర్గం వర్గ ప్రజలు పాలు పోసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు అది పామై మనమే కాటేస్తోందని అభివర్ణించారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించి మనకు మనకు మధ్యనే తగాదాలు పెట్టి చూస్తున్న నాయకుడు ప్రస్తుత ఎమ్మెల్యే అని ఆయన పేర్కొన్నారు. అలాంటి నియంత ఎమ్మెల్యేను మనము నేడు ప్రజాక్షేత్రంలో ఓడించాల్సిన టైం ఆసన్నమైందని అందరూ కలిసికట్టుగా హస్తం గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ మధ్యనే బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఓ తెలుగుదేశం నాయకుడిని కేటీఆర్ మోస్ట్ రెస్పెక్టబుల్ పర్సన్ అని అభివర్ణించారని వాస్తవంగా పార్టీలో చేరకముందు ఆ ఆ నాయకుడు మోస్ట్ రెస్పెక్టబుల్ పర్సనేనని నేడు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న తర్వాత ఆయనకున్న విలువ కాస్త పోయిందని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంగా వనపర్తిలో జరుగుతున్న అవినీతిపై ఏనాడు ఒకరోజు మాట్లాడని నాయకుడు నేడు వారి సరసన చేరి రాజకీయాలు చేయడంలోనీ ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. 2009 నుంచి నా గురువుగా చెప్పుకుంటున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు ఆయన శిష్యుడు ఎదుగుతుంటే చూడలేకపోతున్నాడని అంత కుళ్ళు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం మూడు ముసలేద్దులు వనపర్తిలో కొనసాగుతున్నాయని వారికందరికీ రెస్ట్ ఇవ్వాల్సిన రోజు ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. అహర్నిశలు కష్టపడి ఖిల్లా ఘన్నపురం మండలంలోనికి సాగునీరు తీసుకువస్తే అందుకు సంబంధించిన బిల్లులు కూడా అందకుండా చేసిన మంత్రిని అందరం కలిసి ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ మారాడంటూ ప్రచారాలు చేసే వ్యక్తులకు వారి గతాన్ని ఒకసారి పరిశీలించుకోవాలన్నారు, ఖాదీ బోర్డులో పని చేసేటప్పుడు ట్రాక్టర్ల స్కామ్ చేసి పార్టీ నుంచి బహిష్కరింపబడిన ఘనత ఎవరిదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామని చెప్పుకునే నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించిన గ్రామాలలో మేము ఓట్లు అడగమని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన గ్రామాలలో మీరు కూడా ఓట్లు అడగకుండా ఉండాలని ఆయన సవాల్ విసిరారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని ఇందిరమ్మ వస్తే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

1. రెండు లక్షల ఉద్యోగాలు
2. రైతులకు రెండు లక్షల రుణమాఫీ
3. రైతులకు రైతు భరోసా కింద పదిహేను వేల పంట సహాయం
4. కౌలు రైతులకు 12వేల రైతు భరోసా
5. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా
6. మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం
7. ఒకే ఇంట్లో అర్హులైన వారికి అందరికీ 4000 పింఛన్ పంపిణీ.

మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
మహిళ విద్యార్థులకు స్కూటీల పంపిణీ
నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, యువ వికాసం కింద యువతకు ఐదు లక్షల రుణ సహాయం లాంటి ఎన్నో పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులు, ఖిల్లా గణపురం మాజీ మండల అధ్యక్షులు క్యామ వెంకటయ్య,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వెంకటరావు,
పిఎసిఎస్ ఉపాధ్యక్షులు క్యామ రాజు, వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, తిరుమలాయపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మనాజీ పేట గ్రామ సర్పంచ్ సతీష్ ఉపసర్పంచ్ వెంకటేష్, సీనియర్ బిఅర్ఎస్ నాయకులు వెంకటంపల్లి మదన్మోహన్, తిరుమలయ్యపల్లి మామిడిమాడ ఖిల్లా ఘనపురం గ్రామాలకు చెందిన పలువురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ముందర తండా సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి తేనేటి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సభ్యసిల్లారెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్, ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, లక్కాకుల సతీష్, ఖిల్లా గణపురం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం అక్రమ విక్రయాలకు అడ్డేది..?

బాపట్ల,: ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం జిల్లాలో ఏరులై పారుతోంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెడు తున్నారు. కొంతమంది అధికారులు అక్రమార్కుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ చూసీచూడనట్లు వ్యహరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని కొందరు సిబ్బందితో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గోవా, పాండిచ్చేరి, తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తెచ్చి విక్రయిస్తూ భారీగా అక్రమార్జనకు పాల్పడుతున్నారు. సూర్యలంక వాయుసేన కేంద్రం నుంచి తక్కువ ధరకు మద్యం తెచ్చి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. బాపట్ల పట్టణంలో గతడిసెంబరులో ఓ రక్షణ శాఖ ఉద్యోగి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సెబ్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. రక్షణశాఖ క్యాంటీన్ నుంచి తెచ్చి విక్రయించటానికి నిల్వ ఉంచిన 26 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న వాడరేవు రోడ్డులో రెండో పట్టణ పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో స్థానిక గ్యాస్‌గో దాం సమీపంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి 58 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల ఒకటిన చీరాల మండలం బుర్లవారిపాలెం అడ్డరోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తి నుంచి 40 గోవా మద్యం సీసాలను ఈపురుపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నా రు. ఇటీవల కారులో పాండిచ్చేరి నుంచి తీసుకొ స్తున్న మద్యంను పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం వద్ద సెబ్ పోలీసులు 71 సీసాలను పట్టుకుని ఒకర్ని అదుపులోకి తీసుకు న్నారు. మరోకరు పరారిలో ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా చీరాల, బాపట్ల తీరప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. వారాంతపు రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు ఎక్కువగా ఇక్కడకు వచ్చి సేదదీరుతు న్నారు.

# ఆలేరులో ముచ్చటగా మూడోసారి గొంగిడి గెలుపు ఖాయం

**- ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు కట్కం స్వామి**





రాజాపేట, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ నాయకులు 60 గ్యారెంటీ ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆలేరు గడ్డపై మూడోసారి ముచ్చటగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు ఉపాధ్యక్షులు కట్కం స్వామి అన్నారు. బుధవారం మండలంలోని రఘునాథపురంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను గడపగడపకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. మళ్లీ గొంగిడి గెలిస్తేనే ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోకూడదని అన్నారు. కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో ప్రజలకు కన్నీళ్లే మిగులుతాయని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కెసిఆర్ మూడవసారి సీఎం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం వెంకటేష్, నల్ల అశోక్ గ్రామ బిఆర్ఎస్ మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్బాపూర్ లో కాంగ్రెస్ సంక్షేమ పథకాల ఇంటింటి ప్రచార కార్యక్రమం

**- గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం**





ములుగు, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లాలోని అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ అందించే సంక్షేమ పథకాలు (మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా 15000, గృహ జ్యోతి ప్రతి కుటుంబంకి 200యూనిట్ల విద్యుత్ ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత 4000) ల గురించి కాంగ్రెస్ ఇంటింటి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు జైపాలరెడ్డి గుండా బిక్షపతి మాజీ సర్పంచులు నల్లెల్ల ఆనందం, తప్పేట్ల మొగిలి, అడపాతిరుపతి, యూత్ కాంగ్రెస్ సభ్యులు రవీందర్, తిరుపతి, తరుణ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి-7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

# చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ప్రత్యేక పూజలు



రామన్నపేట, నవంబర్ 01(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ యందు ఆంజనేయస్వామి దేవాలయంలో శాంతికాముడు ప్రజల మనిషి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత టిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు ఎస్కే చాంద్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, బడుగు రఘు, ఎండి యాకూబ్, కందుల నరసింహ, ఈతాకుల రాజు, పెండం రవి, గుండ్లపల్లి బాలయ్య, బాలగోని కళ్యాణ్, కదారి రాజేష్, గంగుల ఉపేందర్ రెడ్డి, శిరీషాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కేంద్రాలు



కరీంనగర్ :వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మొగ్గుచూపిస్తుండడంతో చార్జింగ్ కేంద్రాల అవసరం ఏర్పడింది. తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ(రెడ్కో) రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రా లను, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నది. రెడ్కో వచ్చే రెండేళ్లలో 3 వేలకుపైగా ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ముందుకుసాగుతున్నది. సంస్థ స్వయంగా కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భాగ స్వామ్యం(పీపీపీ) విధానంలో చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. కరీంనగర్ జిల్లాలో 18 చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించి రెడ్కో సంస్థ కలెక్టర్‌కు ఆ స్థలాలను కేటాయించాలని కోరింది. అన్ని పరిస్థితులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ రెడ్కోకు పది స్థలాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ మొదటి గేటు పక్కన 279 గజాల స్థలం, జడ్పీ క్వార్టర్స్‌లోని అయ్యప్పస్వామి టెంపుల్ వద్ద 433 గజాల స్థలం, మార్క్‌ఫెడ్ వద్ద 433 గజాల స్థలం, కలెక్టరేట్ కాంప్లెక్స్ ఎదుట 266 గజాల స్థలం, ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ సమీపంలో 333 గజాలు, ఆర్టీసీ వర్క్‌షాపు హాస్పిటల్ వద్ద 400 గజాల స్థలాన్ని, జ్యోతినగర్‌లోని మున్సిపల్ పార్కువద్ద 400 గజాలు, సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో 644 గజాల స్థలం గల రెండు సైట్లను, కరీంనగర్ బస్టాండ్ సమీపంలో 200 గజాలు, టీబీ హాస్పిటల్ వద్ద 555 గజాల స్థలాన్ని ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కలెక్టర్ రెడ్కో సంస్థకు అనుమతి ఇచ్చారు. పీపీపీ విధానంలో ఈ కేంద్రాల ఏర్పాటుకు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 450 దరఖాస్తులు వచ్చాయని, అందులో జిల్లాకు చెందినవి కూడా కొన్ని ఉన్నాయని తెలుస్తున్నది. ఒక్కో చార్జింగ్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 15 నుంచి 20 లక్షల రూపాయలు అవసరమవుతాయి. జిల్లాలో వచ్చే అక్టోబర్ మాసానికి ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాలు పనిచేయడం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని ఏడీవో లక్ష్మీకాంతారావు తెలిపారు. చార్జింగ్ కేంద్రాలలో 60 కిలోవాట్ల సామర్థ్యం గల యంత్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా వాహనాలను చార్జింగ్ చేస్తారు. 30 నిమిషాల్లో కారు బ్యాటరీ చార్జింగ్ పూర్తిచేసే అవకాశం ఉంటుంది. ప్రతి యంత్రానికి రెండు చార్జింగ్ గన్స్ ఉండడంతో రెండు కార్లు ఒకేసారి చార్జిం గ్ చేసుకోవచ్చు. జిల్లాలో 416 ఎలక్ట్రిక్ వాహనాలు ఉండగా అందులో 382 మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, 9 ట్రాన్స్‌పోర్టు వెహికిల్స్ ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2022-23లో 11,71,944 ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. వీటిలో 7,20,733 ద్విచక్రవాహనాలు, 3,99,540 త్రిచక్ర వాహనాలు, 33,562 ప్యాసింజర్ కార్లు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్నది. పెట్రోల్ ధర లీటరుకు 110 రూపాయలకు చేరుకోడంతో ప్రజలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపిస్తున్నారు.

# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం

మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేకుండా వెలిసే ఈ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేస్తే, కొనుగోలుదారులు నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యంతరాలు లేకున్నా.. మున్సిపల్ అధికారి ఒకరు సర్వే నంబరుపై కోర్టు కేసు ఉందని తాత్సారం చేశారు.

## సుబాబులు పంటకు గిట్టుబాటు ధర ఏది?



నందిగామ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్న సుబాబుల పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ మండలం హనుమంతపురం గ్రామంలో సుబాబుల్ పంటను ఆమె పరిశీలించారు. సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర లేదని సుబాబులు పొలంలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో సుబాబుల్ రైతులకు టన్నుకు 4000 నుండి 4200 మధ్యలో ధర ఉండేదని, కానీ సుబాబుల్ రైతుల మీద దొంగ ప్రేమ ఒలకబోస్తూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర 5000 ఇస్తామని ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో గాంధీ సెంటర్ లో హామీ ఇప్పించి ఓట్లు వేయించుకున్నారు మరి ఆ హామీ ఇపుడు ఏమైందని ప్రశ్నించారు. ఇవాళ సుబాబుల్ టన్ను ధర 1200 నుండి 1600 లేదని, ఇదేనా రైతన్న మీద వైసిపి ప్రభుత్వం అనుకున్న విశ్వసనీత అని ప్రశ్నించారు. తక్షణమే సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర 5000 రూపాయలు ఇవ్వాలని, లేని పక్షంలో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 29న టిడ్కో ఇళ్లు పంపిణీ



శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన 1280 టిడ్కో ఇళ్లను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ఈనెల 29వ తేదీన లబ్ధిదారులకు అందించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.ఓబులేసు తెలిపారు.టిడ్కో అధికారులతో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేజ్-1లో భాగంగా కేటగిరి ఎ కింద 300 చదరపు అడుగుల్లో నిర్మించిన 480 ఇళ్లను, కేటగిరి బి కింద 365 చదరపు అడుగుల్లో నిర్మించిన 192 ఇళ్లను, కేటగిరి సి కింద 430 చదరపు అడుగుల్లో నిర్మించిన 608 ఇళ్లను అందించనున్నట్టు తెలిపారు. రెండో విడతలో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 624 ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు చెప్పారు. టిడ్కో ఇళ్ల కాలనీకి మౌలిక సదుపాయాలు, సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, 24 గంటలు మంచినీటి సరఫరా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైసిపి నాయకులు సాధు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, టిడ్కో అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సెంటుకూ సాగునీటి కల్పన

పొందూరు: ప్రతి సెంటుకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాక కూడలి సమీపంలోని ఒక కళ్యాణ మండపంలో వైసిపి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్లె శ్రీరాములు నాయుడు జలాశయం (మడ్డువలస) మొదటి దశలో సుమారు 27,500 ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, రెండో దశ విస్తరణ ద్వారా అదనంగా సుమారు 12,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇందుకు అవసరమైన రూ.26.65 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ పరిపాలనాపరమైన ఆమోదం తెలిపిందన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 24వ తేదీన పనులను పున:ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ హాజరు కానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడ్డువలస రెండోదశ విస్తరణ పనుల ద్వారా పొందూరు మండలంలోని తండ్యాం, లక్ష్మీపేట, పొందూరు, రాపాక, వావిలపల్లిపేట, వి.ఆర్.గూడెం, బురిడికంచరాం, ధర్మపురం, కొంచాడ, తోలాపి, పిల్లలవలస, దల్లవలస, కోటిపల్లి గ్రామాలకు ప్రయోజనం కలగనుందని వివరించారు. లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల మండల్లాలోని పలు గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. ధర్మపురం డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 12.25 కిలోమీటర్ల మేర 6,400 ఎకరాలకు, అరిణాం అక్కివలస డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 10.70 కిలోమీటర్ల మేర 6,100 ఎకరాలు పూర్తిస్థాయిలో సాగులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఇ పొన్నాడ సుధాకర్, జెడ్‌పిటిసి ఎల్.కాంతారావు, కిల్లి నాగేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కె.రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైస్ ఎంపిపి ప్రతినిది వండాన వెంకటరావు, జామి వెంకటరమణమూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిరులిచ్చే చిరుధాన్యాలు

రాయచోటి : మనుషుల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. చిరుధాన్యాల విలువేంటో సమాజానికి ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. కొర్రాల పాయసం, రాగి జావ లాంటి పేర్లు జనాల నాలుకల మీద తిరుగుతున్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటకు సార్ధకత చేకూరుతోంది. గటకే తిన్నామో.. గంజే తాగామో.. అని మాట వరుసకు అంటుంటాం. పేదతిండి అని చెప్పడానికి వాడే ఉపమానం అది. నిజానికది గరీబు తిండి కాదు. నిఖార్సయిన తిండి. నిండైన తిండి. గంభీరమైన తిండి. శ్రీమంతుల తిండి. ఇంకా చెప్పాలంటే- చిరుధాన్యాలకు మించిన పౌష్టికాహారం-ఈ భూమండలం మీదనే లేదు. అందుకే ఒకప్పటి పచ్చజొన్నల గట్క మళ్లీ రారమ్మని పిలుస్తోంది. ఆనాటి రాగిజావ తిరిగి కళ్లముందు కదలాడుతోంది. కనుమరుగైన సామపాశం మళ్లీ సాహెూ అంటోంది. మచ్చుకైనా కనిపించని సజ్జ మలీదలు మిర్రిమిర్రి చూస్తున్నాయి. ఈ తరానికే తెలియని నూనె పోలెలు నున్నగా కవ్విస్తున్నాయి. ప్రాభవం కోల్పోయిన చిరుధాన్యాలు చిరునవ్వులు రువ్వుతున్నాయి. సన్నబియ్యం, బాసుమతి రైస్ తినడమే స్టేటస్ అనుకునే రోజులు పోతున్నాయి. దంపుడు బియ్యం ఎంత రేటున్నా సరే కొంటున్నారు. రాగి అంబలి తాగడానికి క్యూ కడుతున్నారు. ఎండాకాలం సామబియ్యం తింటే చలువ అని జనానికి అర్థమైంది. చలికాలంకొర్రబువ్వ తినాలని ఇప్పుడిప్పుడే అవగతమవుతోంది. చిరుధాన్యాలసాగుతో రైతు ఇంట సిరులు కురువనున్నాయి. జిల్లాలోని నేలలు కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, సాములు, అరికెలు, ఊదల పంటల సాగుకు అనుకూలం కావడంతో రబీలో 1,520 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 3,500 ఎకరాల్లో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అతి తక్కువ వర్షపాతం నమోదైనా పంట చేతికొస్తుంది. జిల్లాలో చిరుధాన్యాల సాగుపై అధిక శాతం రైతులు ఆసక్తిని చూపుతున్నారు. ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి పెడితే 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. కిలో రూ.60 నుంచి రూ.70 వరకు ధర పలుకుతుండగా, క్వింటాలుకు రూ.6వేల నుంచి రూ.7 వేల వరకు వస్తుంది. ఎకరాకు



దాదాపు రూ.70 వేలకుపైగా ఆదాయం సమకూరనున్నది. రైతుల్లో అవగాహన పెంచి జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచేలా వ్యవసాయ శాఖ కృషి చేస్తున్నది. కొర్రలకు మంచి గిరాకీ ఉండటంతో 20 గుంటల పొలంలో చేశాను. ఇతర పంటల కన్నా చిరుధాన్యాల సాగులో మంచి లాభాలు న్నాయి. పంట కంకి దశకు చేరుకుంటుంది. మార్కెట్‌లో కిలో కొర్రలు రూ.80-90 అడుగుతున్నారు. తక్కువ పెట్టుబడి, శ్రమ కూడా తక్కువగానే ఉంటుంది. పంట దిగుబడి బాగా ఉంటే మంచి లాభాలే వస్తాయి.

జిల్లా వ్యాప్తంగా సుమారు 1520 ఎకరాల్లో పలు రకాల ధాన్యాలుసాగు చేస్తున్నారు. రాగులు, జొన్న, సజ్జలు, కొర్రలు పండిస్తున్నా రు. మార్కెట్‌లో చిరుధాన్యాలకు మంచి డిమాండ్ ఉంది. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం లభిస్తున్నది. ఈ విషయాలపై రైతులకు అవగాహన కల్పించిజిల్లాలో ఈ ధాన్యాల సాగు విస్తీర్ణం 3500 ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. చిరుధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువ. దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తృణధాన్యాల సాగు తక్కువ పెట్టుబడితో చేపట్టవచ్చు. తక్కువ నీటి వినియోగంతో ఈ పంటలు పండుతాయి. పంటల సాగులో ఎప్పటికప్పుడూ రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సలహాలు, సూచనలు అందిస్తున్నాం. వరి, మక్కజొన్న, కూరగాయల పంటల కన్నా చిరుధాన్యాల సాగులోనే మంచి దిగుబడులు, లాభాలు పొందవచ్చు.

## ప్రభుత్వ వైఫల్యానికి ఉద్యోగులను బలి చేయడం సమంజసమా?

కలెక్టరేట్ :ప్రభుత్వ వైఫల్యాలకు ఉద్యోగులను బలి చేయడం సమంజసమేనేనని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.రమణారావు, వై.మన్మధరావు ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన డిఇఒ, వీరఘట్టం ఎంఇఒ, కెజిబివి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా పుస్తకాలు పంపిణీ చేయలేదని, విద్యా సంవత్సరం ముగిసినా విద్యార్థులకు పుస్తకాలు అందని దుస్థితి నెలకొన్న విషయాన్ని కిందిస్థాయి అధికారులు ఉన్నతాధికారు లకు పలుమార్లు తెలిపినా స్పందించలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందకపోవడానికి కింది స్థాయి అధికారులను బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. పుస్తకాలు ఇవ్వాల్సింది, జగనన్న కిట్లు, వంటపాత్రలు, టాయిలెట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రవీణ్ ప్రకాష్‌దని, ఆయన చేయాల్సిన పనులు చేయకుండా కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేయడం ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడమేనని అన్నారు. ఇలాంటి వైఖరిని విడనాడాలని లేనిపక్షంలో ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతుతో పాటు ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తక్షణమే సస్పెండ్ చేసిన అధికారులను, సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఇప్పటికైనా పిల్లలందరికీ సరిపడేలా ముద్రించి విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు వి ఇందిర పాల్గొన్నారు. డిఇఒ, ఎంఇఒ, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారుల సస్పెన్షన్ లో ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గుమ్మలక్ష్మీపురంలో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మారాలని, తక్షణ సస్పెన్షన్లు ఎత్తివేయాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు.



నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న డిఇఒ ఎస్‌విడి రమణ, ఎంఇఒ పి.కృష్ణమూర్తి, కెజిబివి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రోజా రమణిల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ మండలంలోని నడుకూరులో అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయ జెఎసి నాయకులు వినతిపత్రం అందజేశారు. తప్పు ఎవరిది... శిక్ష ఎవరికి... సస్పెన్షన్ తక్షణమే రద్దు చేయాలని, నినాదాలు చేశారు. అనంతరం మోకాలుపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ మండల జెఎసి నాయకులు ఎం.పైడిరాజు, కెటి పోలినాయుడు, జి దుర్గాప్రసాద్, డి.శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, కె.విజయకుమార్, ఎస్.రమేష్, కె.గోవిందరావు, ఎ.చంద్రమౌళి, వి.అన్నాజీరావు, ఎన్‌వి భాస్కరరావు, సిహెచ్ తిరుపతిరావు ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లాలో పర్యటించిన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ డిఇఒ డాక్టరు ఎస్ డివి రమణను, వీరఘట్టం, సీతమ్మపేట మండలాల విద్యాశాఖ అధికారులను, కెజిబివి ప్రిన్సిపాల్, మరో ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే టిడిపి బొబ్బిలి చిరంజీవులు అన్నారు. ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కొంతమంది అధికారులు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. వెంటనే వారి సస్పెన్షన్ ఎత్తివేయాలని తమ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విద్యా వ్యవస్థను చులకన చేస్తున్నారు

శ్రీకాకుళం అర్బన్: మునుపెన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఎక్కడికక్కడ అక్రమంగా సస్పెన్షన్లు చేస్తున్న విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫ్యాప్టో చైర్మన్ మజ్జి మదన్‌మోహన్, సెక్రటరీ జనరల్ కె.అప్పలరాజు, పొందూరు అప్పారావు, ఎస్.వి రమణమూర్తి, టి.చలపతిరావు, పి.రామారావు తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యాశాఖ, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించడం, నిర్ధారణకు రావడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తుల మధ్య ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, అక్కడికక్కడ సస్పెన్షన్లు చేసే చర్యల వల్ల విద్యారంగం మెరుగుపడదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను చులకన చేయడం ప్రయివేటు విద్య వైపు ప్రజలు మళ్లడానికి దోహదపడుతుంది గానీ బలోపేతం కాదని తెలిపారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతోనే పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు, వర్క్ పుస్తకాలు, యూనిఫారాలు అందజేయడంలో ఉన్న ఇబ్బందులను సరిచేయకుండా చర్యలకు దిగడాన్ని తప్పుపట్టారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు సక్రమంగా చేపట్టకుండా కక్షసాధింపులు, అవమానాలకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైతే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కలిపి ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అక్రమంగా చేసిన సస్పెన్షన్లను ఎత్తివేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిం చిన యుటిఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రవీణ్ ప్రకాష్ పర్యటన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కాకుండా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను శిక్షించడానికి ఉన్నట్లు ఉందన్నారు. విద్యా వ్యవస్థలో లోపాలను సరిచేయకుండా అందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



సమావేశంలో యుటిఎఫ్ నాయకులు జి.కోదండరావు. కంచరాన రమేష్, జయరాం, రవీంద్ర, టి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

టి.నరసాపురం:స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జివివి.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల్లో స్పందనలో వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలపై శాఖలవారిగా సమీక్షించినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ, ఐసిడిఎస్‌లలో నాడు-నేడు పనుల పురోగతిపై, గ్రామ పంచాయతీలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ప్రగతిపై, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య శాఖ చేపడుతున్న చర్యలపై సమీక్షించినట్లు తెలిపారు.

## 'ఆఫ్‌షోర్' పనులు అడ్డగింత



పలాస: మండలంలోని రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయఉకు సంబంధించి భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ డిమాండ్ చేశారు. మండలంలోని రేగులపాడు, మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామాల్లో చేపడుతున్న ఆఫ్‌షోర్ నిర్మాణ పనులను సిపిఐ ఆధ్వర్యాన నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 21న టెక్కలి సబ్ కలెక్టర్ రిజర్వాయరు నిర్వాసితులతో చీపురుపల్లి లో గ్రామసభ ఏర్పాటు న్యాయం చేస్తామన్న హామీ ఇచ్చారని, ఇప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. 2013 చట్టం కింద నిర్వాసితులకు రావాల్సిన భూ పరిహారం, కుటుంబ, యూత్ ప్యాకేజీలు ఇవ్వాలన్నారు. ఆర్‌ఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, యూత్ నాయకులు బుజ్జి, సోమేష్, చాపర సోమేష్, బద్రి వినోద్‌కుమార్, శివరామ్, నందిగాం మోహనరావు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి కొల్లు రూ.లక్ష విరాళం



కలెక్టరేట్ (కృష్ణా)రంజాన్ పండగ పురస్కరించుకుని స్థానిక ఉల్లింగి పాలెం ఈద్గా దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా దర్గా అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు ఇలియాస్ షాష, ఖాజా, అబ్దుల్ అజీజ్, అమీర్, ఫిరోజ్, ఖదీర్, అబ్దుల్ అజీమ్, భాజాని, ఆరిఫ్, ఫహీం, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా పథకాలపై అవగాహన



పొదలకూరు :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ జిఎం ఎం.భాస్కర చక్రవర్తి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పొదలకూరు కెనరా బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ జీ.ఎం భాస్కర చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హై రిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. పొదలకూరు కెనరా బ్యాంక్ మేనేజర్ నాగనాథ్, నెల్లూరు రీజనల్ ఆఫీస్ సిబ్బంది, పొదలకూరు బ్యాంక్ శాఖ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మతోన్మాదులను ఓడించాలి

శ్రీకాకుళం అర్బన్: దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న బిజెపి, మతోన్మాద శక్తుల పాలనను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం, సిపిఐలు నాయకులు పిలుపునిచ్చారు.నగరంలో తురాయి చెట్టు వీధి, వైష్ణవువీధి, మహిళా మండలి వీధి, తెప్పల వీధుల్లో ప్రచారభేరి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై ముద్రించిన పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు టి.తిరుపతిరావు, డోల శంకరరావు మాట్లాడుతూ మోడీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి-ఆరెస్సెస్ కూటమి దేశ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మరో పక్క ప్రభుత్వ సంస్థలను, సహజ వనరులైన అడవులను, భూములను, విద్యుత్ ప్రాజెక్టులను, గనులను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.

నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కానికి ప్రజాపోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కె.భాస్కరరావు, బి.లక్ష్మి, ఎస్.శ్రీనివాసులు, బి.సింహాచలం, త్రినాథరావు, రవి పాల్గొన్నారు.



# జనరిక్ ఔషధం.. మండలానికో దుకాణం

సంగారెడ్డి :రోజూ పనికి వెళితేనే కుటుంబ పోషణ సాగేది. ఇలాంటి కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే ఆర్థికంగా ఎదురయ్యే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. చికిత్సకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా మందులు(ఔషధాలు) ఎక్కువగా బయటే కొనాల్సి రావడమే కారణం. భారీ వ్యయం తప్పడం లేదు. ఇలాంటి పేదలకు ఊరట కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జనరిక్ మందుల దుకాణాలను నిర్వహిస్తోంది. రూ. 3లక్షల రుణం: జిల్లా వ్యాప్తంగా ప్రజలకు జనరిక్ ఔషధాలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. మహిళా సంఘాల సభ్యుల్లో అర్హులకు దుకాణాల ఏర్పాటుకు స్త్రీనిధి రుణాలను ఇచ్చి ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఒక్కో దుకాణం ఏర్పాటుకు రూ.3లక్షల రుణం అందించనున్నారు. మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరులో ఒక్కో దుకాణం ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదలను సిద్ధం చేశారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలు.. లేదంటే వారి కుటుంబం, దగ్గరి బంధువుల్లో ఎవరైనా డిఫార్మసీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్హత కలిగి ఉండాలి. రుణం పొందడానికి ముందు సభ్యురాలిగా ఉన్న సంఘం, గ్రామైక్య సంఘం తీర్మానం తప్పనిసరి. దుకాణం నిర్వహణకు సంబంధిత డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అనుమతి, ధ్రువీకరణ పత్రం, కొటేషన్ విద్యార్హత ధ్రువపత్రాలతో స్త్రీనిధి అధికారులకు దరఖాస్తు చేయాలి. స్త్రీనిధి అధికారులు దరఖాస్తులు పరిశీలించి అర్హులుగా భావిస్తే వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. జనరిక్ దుకాణం కోసం తీసుకునే రుణాన్ని ప్రతినెలా ఐదేళ్లలోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు స్త్రీనిధి ద్వారా తక్కువ వడ్డీకే ఇస్తున్న రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. కుటుంబంలో ఎవరైనా దుకాణం ఏర్పాటు కు అవసరమైన విద్యార్హత కలిగి ఉంటే దరఖాస్తు చేసుకోవాలి. సులభ వాయిదాల పద్ధతిలో రుణాన్ని తిరిగి చెల్లించే వెసులుబాటు ఉంటుంది.




# వీధి వ్యాపారులకు అండ... పీఎం స్వనిధి

గోదావరిఖని:కరోనా నేపథ్యంలో వ్యాపారాలు సాగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైన వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భర్ నిధి(పీఎం స్వనిధి) పట్టణాలు, నగరాల్లోని వీధి వ్యాపారులకు అండగా నిలుస్తోంది. ఇందులో మొదటి విడతలో రూ.10వేలు, మొదటి విడత తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించిన వారికి రెండో విడతలో రూ.20వేలు, రెండో విడత పూర్తిగా చెల్లించిన వారికి మూడో విడతలో రూ.50 వేల రుణాన్ని మంజూరు చేస్తున్నారు. మొదటి రెండో విడతల్లో వరంగల్ మహానగరపాలక సంస్థ మొదటి స్థానంలో నిలవగా కరీంనగర్ నగరపాలిక మొదటి విడతలో నాలుగో, రెండో విడతలో మూడో స్థానంలో నిలిచింది. మూడో విడతలో కరీంనగర్ మొదటి స్థానంలో నిలవగా మొదటి, ,రెండో విడతలో మొదటి స్థానంలోఉన్న వరంగల్ మహానగరపాలక సంస్థ మూడో విడతలో రెండో స్థానానికి పరిమితమైంది. మొదటి విడతలో మూడో స్థానంలో, రెండో విడతలో నాలుగో స్థానంలో నిలిచిన రామగుండం మూడో విడతలో వెనకబడింది. మొదటి, రెండో విడతల్లో నాలుగో, మూడో స్థానంలో నిలిచిన కరీంనగర్ నగరపాలిక మూడో విడతలో మొదటి స్థానంలో నిలవగా రామగుండం నగరపాలిక వెనకబడింది. మొదటి, రెండు విడతల్లో కొనసాగిన ఉత్సాహం మూడో విడతలో కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొదటి, రెండు విడతల్లో వెనకబడ్డ జగిత్యాల పురపాలిక మూడో విడతలో ఐదో స్థానానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా 10 లక్షల లోపు జనాభా కలిగిన నగరాలు, పట్టణాల విభాగంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలవగా, రాష్ట్రంలో మొదటి, రెండో విడతల్లో వరంగల్ మహానగరపాలక సంస్థ, మూడో విడతలో కరీంనగర్ నగరపాలిక ప్రథమ స్థానంలో నిలిచాయి. మొదటి, రెండో విడతల్లో రుణాలు తీసుకున్న వీధి వ్యాపారులు తిరిగి చెల్లించడంలో జాప్యం కారణంగానే మూడో విడత చెల్లింపులో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది నేరుగా వీధి వ్యాపారుల వద్దకు వెళ్లి తీసుకున్న రుణాలు చెల్లిస్తే అంతకు మించి రుణాలు చెల్లిస్తామంటూ అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం మూడో విడత రుణం చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుండగా ఈ రుణం సైతం పూర్తిగా చెల్లిస్తే ఆ తదుపరి మరింత పెంచి మంజూరు చేసే అవకాశముంది.



# ఇసుక తరలింపులో భారీ మోసం!

మంచిర్యాల, : జిల్లాలోని నదులు, వాగులు, వంకల్లో నుంచి ఇసుక తరలించడంలో ట్రాక్టర్ యజమానులు మోసానికి పాల్పడుతున్నారు. అరకొరగా లోడ్ చేస్తూ డంప్ చేస్తుండటంతో వినియో గదారులకు నష్టం వాటిల్లుతోంది. ఎన్ని ట్రిప్పులు పోశారో లెక్కించుకుం టున్న వినియోగదారులు ట్రాక్టర్ ట్రాలీలో ఎంతమేరకు నింపుతున్నారో గమనించడం లేదు. ట్రాలీ సైజును కూడా తగ్గించి వేస్తున్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో వినియోగదారులు నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా మారి వినియోగదారులను నిలువు దోపిడీకి గురి చేస్తూ అందినకాడికి దండుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ఒక్కో ట్రాక్టర్ ట్రాలీలో ఐదు టన్నుల ఇసుకను నింపాల్సి ఉంది. అందుకు భిన్నంగా రెండున్నర, మూడు టన్నులతోనే సరిపె డుతున్నట్లు తెలుస్తోంది. ఇసుకను తరలించే సమయంలో మొదట ఖాళీ ట్రాక్టర్‌ను, అనంతరం ఇసుక నింపిన తరువాత మళ్లీ వే బ్రిడ్జిపై బరువు చూడాలి. రెండు రశీదులను వినియోగదారులకు అప్పగించాలి. అయితే ఈ నిబంధనలను పట్టించుకోని ట్రాక్టర్ల యజమానులు నేరుగా నది నుంచి నిర్మాణాల వద్ద ఇసుకను డంప్ చేస్తున్నారు. దీంతో ట్రాక్టర్ ట్రాలీలో ఎంత ఇసుకను నింపుతున్నారనే విషయం వినియోగదారులకు తెలియడం లేదు. పెద్ద మొత్తంలో ఇసుకను వినియోగించే బిల్డర్లు జరుగుతున్న మోసాన్ని పసిగట్టి నిలదీస్తున్నా యజమానులు పట్టించుకోవ డం లేదనే ఆరోపణలున్నాయి. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే తూకం వేయించుకో వాలంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని పేర్కొంటున్నారు. తూకం వేయడం సాధ్యమయ్యే పనికాకపోవడంతో ట్రాక్టర్ యజమానులది ఆడిందే ఆటగా తయారైంది. ట్రాలీ కెపాసిటీని గణనీయంగా తగ్గిస్తూ వినియోగదారుల నెత్తిన కుచ్చుటోపి పెడుతున్నారు. ట్రాలీ తయారీదారులైన ఇంజనీరింగ్ షాపుల నిర్వాహకులపై సైజు తగ్గించేలా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా ట్రాలీలో తక్కువ ఇసుక పట్టేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ట్రాక్టర్ ట్రాలీ తయారీకి కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. ఉదాహరణకు 5టన్నుల బరువున్న రెండు చక్రాల ట్రాలీ ఫ్లాట్ ఫాం పొడవు 10 ఫీట్ల 6 ఇంచులు, వెడల్పు 6ఫీట్ల 18 ఇంచులు, ఎత్తు 18 ఇంచులు ఉండాలి. ట్రాలీ మొత్తంగా 100 స్క్వేర్ ఫీట్ల సైజు లో నిర్మాణం చేపట్టవలసి ఉం టుంది. అయితే ఇంజనీరింగ్ షాపుల్లో ఇందుకు భిన్నంగా 70 నుంచి 80 స్క్వేర్ ఫీట్లతోనే తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో ట్రాలీలో గరిష్టంగా రెండు టన్నుల పై చిలుకు ఇసుక సొమ్మును ట్రాక్టర్ యజమానులు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి.



# కూలీల కుటుంబాలకు పరిహారం అందజేత

సామర్లకోట:పట్టణం బలుసుల పేటలో రెండు రోజుల క్రితం చర్చి నిర్మాణ పనుల్లో భాగంగా గోడ కూలి ఇద్దరు కూలీలు మృతి చెందిన సంఘటనకు సంబం ధించి మతుల కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కూలీ కుటుంబానికి పరిహారాన్ని అందజేశారు.ఒక్కో కుటుంబానికి రూ.12.25 లక్షల చొప్పున మూడు కుటుంబాలకు చర్చి నిర్వాహకులు కాకినాడకు చెందిన పాస్టర్ విజరుకుమార్ నగదు రూపంలో సాయంత్రం కుటుంబాలకు అందజేశారు. చర్చి గోడ కూలిన ప్రమాదంలో పెట్టారు మచ్చ నాగేశ్వరరావు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రమాదంలో మరో కూలీకి తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ వద్ద కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాగా కాకినాడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో చర్చి యజమాని, జనసేన పెద్దా పురం నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి (బాబు), ఇతర దళిత సంఘాల నాయకులు మధ్య చర్చలు సఫలమయ్యాయి. దానితో కుటుంబా లకు ఒక్కొక్కరికి రూ. 12.25 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు పాస్టర్ విజరు కుమార్ అంగీకరించారు. దీంతో నాయ కులు ఆందోళనను విరమించారు.



# జగ్గయ్యపేటలో, జగనన్న లేఔట్ పునాదులతో సరి!

వేపాడ : వేపాడ మండలంలో జగ్గయ్యపేట గ్రామంలో ఇంటి నిర్మాణమునకు స్థలము లేని నిరుపేదలను గుర్తించి జగనన్న గృహములో నిర్మించుకొనుటకు ఆవిడిగా, దుందుడుకుగా, అనాలోచితంగా, జిల్లా అధికారులు మెప్పు పొందాలని ఉద్దేశంతో గత ఎమ్మార్వో రెండు చెరువుల మధ్య చెరువు గర్భములో ఇళ్ల స్థలము కేటాయించి ఇంటి నిర్మాణమునకు పట్టాలు కూడా జారీ చేయడం జరిగింది, ఏమాత్రం వర్షం వచ్చినా వర్షపు నీరుతో చెరువు నిండి ఇళ్లలో నివసించడానికి వీలు లేకుండా ముంపుకు గురై అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. లబ్ధిదారులు అధికారులు బాధలు పడలేక పునాదులు తీసి పిల్లర్స్ కూడా వేశారు, గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులకు ఇనుము, సిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. త్రాగునీటి బోరు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంటి నిర్మాణమునకు వేసిన పిల్లర్స్ మాత్రమే కనిపిస్తున్నాయి. లబ్ధిదారులు మాత్రం చేపట్టలేదు ఈ విషయం గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా. లబ్ధిదారులు ఎంపిక గాని, లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చినప్పుడు గానీ, గృహ నిర్మాణమునకు అవసరమగు మెటీరియల్ ఇచ్చినప్పుడు కూడా అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ నైనా వంటాకు రామయమ్మ, వంటాకు శ్రీను ఉప సర్పంచ్ కు కనీస సమాచారం కూడా లేకుండా జగనన్న లే అవుట్ మంజూరు చేశారు అని తెలుపు తున్నారు. ప్రతి విషయము గ్రామ సర్పంచ్కు తెలియకుండా ఏ పని చేయవద్దంటూ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మండల స్థాయి నాయకులు చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చకుండా గ్రూపు రాజకీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఈ విధానం వలన మా గ్రామంలో గ్రామ సర్పంచ్ గా గ్రామానికి అభివృద్ధి చేయాలని ఎంత ఆశ వున్నప్పటికి నిరాశ మిగులుతుంది.



# పక్షుల కోసం మన ఇంటి మేడలపై నీళ్లు పెట్టండి

విజయనగం : ఎండల తీవ్రత దృష్ట్యా మన ఇండ్ల మేడల పైన, ప్రహరీ గోడల పైన పక్షులు త్రాగేందుకు వీలుగా గిన్నెల్లో మంచినీటిని పెట్టా లని జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి పిలుపునిచ్చారు. స్థానిక బొబ్బాదిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజి మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున మనుషులతో పాటు పశుపక్షాదులు కూడా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మన ఇండ్ల మేడల పైన, ప్రహరీ గోడల పైన పక్షులు త్రాగేందుకు వీలుగా మన ఇండ్లలో ఉండే స్టీలు పాత్రలలో మంచినీటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయంలో ఇంటికే పరిమితం కావాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలో బయటకు వస్తే తలపై టోపీ లేదా తెల్లటి కాటన్ వస్త్రాన్ని కప్పుకోవాలని ఆయన సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎరుకొండ ఆనంద్, శాంత కుమారులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచారంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. వేసవి తాపము నుంచి బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ చలివేంద్రాన్ని సుమారు 50 రోజులపాటు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు షినగం శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక వేదిక రాష్ట్ర కన్వీనర్ గంట్రేటి శ్రీను అలియాస్ డప్పు శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముఖరావు, జిల్లా కమిటీ ప్రతినిధులు సూర్యనారాయణ, శీరాపు శ్రీనివాసరావు, డాక్టర్ పైల రమేష్, జేవివి జిల్లా కోశాధికారి పి.రమేష్, గంట్రేటి రమణ, డాక్టర్ ఏవి రాజశేఖర్, గెద్ద చిరంజీవి, గంట్రేటి నిర్మల, పచ్చిపాల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.




# నష్టపరిహారంను సద్వినియోగం చేసుకోండి

సామర్లకోట :ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక పరిహారాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాలు పిలుపునిచ్చారు. పెద్దాపురం మండలం, జి.రాగంపేటలోని ఎఎస్ అగ్రోస్ ఫ్యాక్టరీలో గత ఫిబ్రవరి నెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కక్కరికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.25 లక్షలు, ప్రభుత్వం రూ.25 లక్షలు వెరశి రూ.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆర్‌అండ్‌బి మంత్రి దాడిశెట్టి రాజాలు పంపిణీ చేశారు. కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మతుల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఎక్స్‌గ్రేషియా మొత్తం రూ.25 లక్షలు, ఆయిల్ ఫ్యాక్టరీ వర్క్‌మన్ కాంపన్‌సేషన్ చట్టం కింద చెల్లించిన రూ.25 లక్షలు వెరసి మొత్తం రూ.50 లక్షల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు, కుర్రా రామారావు (ఎఎస్ఆర్ జిల్లా), కట్టమూరి జగదీష్, యల్లమిల్లి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు మంత్రి ఈ సహాయాలను అందజేశారు. ప్రమాదవశాత్తు కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ లోటును కొంతవరకైనా తీర్చి, ఆయా కుటుంబాలను ఆదుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఆప్తులను కొల్పోయిన కుటుంబాలకు అర్హత మేరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు,జి.రాగంపేట సంఘటన మతులో 5గురు ఎస్.టి.ల కుటుంబాలకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల సహాయాన్ని ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే జారీ చేశారని, అలాగే ఒక్కొక్క కుటుంబానికి ఎకరం భూమి పంపిణీకి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే మృతులలో వైఎస్ఆర్ బీమా పథకం కింద అర్హులైన నలుగురికి కుటుంబాలకు ఒక్కక్కరికి ఐదు లక్షల పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, అరకు ఎ%ఎ%ంఎల్ఎ చెట్టి ఫాల్గుని, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్, డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి, పెద్దాపురం ఆర్డిఓ జె.సీతారామారావు, ఫాక్టరీస్ డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ వి.రాధాకష్ణ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లాబర్ జి. లక్ష్మీనరసయ్య, తహాశీల్దార్‌లు వజ్రపు జితేంద్ర, శివకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు వేసవి ఆలేవెన్స్ లు ఇవ్వాలి : సిపిఎం

వి ఆర్ పురం: మండలంలోని ప్రచార రణభేరీలో భాగంగా రామవరం గ్రామ పంచయతీలో కోప్పల్లి. శబరి రాయిగూడెం. తెల్లవారి గుంపు మూడు గ్రామంలోనీ ప్రచార బేరి భాగంగా ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ సమస్యలు తెలుసుకుంటూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలకు సందర్శించడం జరిగింది. ప్రచార బేరి బృందం ముందు కూలీలు తమ సమస్యలను వెళ్ళబుచ్చారు తదుపరి సిపిఎం మండల నాయకులు వడ్లది రమేష్ మాట్లాడుతూ పోలవరం భూమి ప్యాకేజీ ఇవ్వాలనీ కోరుతూ శబరి రాయిగూడెం వరదలకు వచ్చిన ముఖ్య మంత్రీ ఇచ్చిన హామీ 10వేలు నష్ట పరిహారం అందలేదనీ పోలవరం ముంపులో చేర్చి నష్ట పరిహారం ఇవ్వాలని కోప్పల్లి తెల్లవారి గుంపు గ్రామాల నిర్వాసితులకు 300 ఎకరాల భూమికి నష్టపరిహారం వారు డిమాండ్ చేశారు. తదుపరివారు ఉపాధి హామీ పని ప్రదేశాలను కు రావాల్సిన అలీవెన్స్ మజ్జిగ నీళ్ళు మెడికల్ కిట్టులు టెంట్ ఇవ్వాలనీ గునపం తట్టపారకు కూలీ ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా సిపిఎం మండల నాయకులూ వడ్లధి రమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తరవాత అటువంటి ఉపాధి పని లాక్అలేవెన్స్ ఆపారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చుతున్నాయని విమర్శించారు. జగనన్న మా భవిషత్ కార్యక్రమములో జగన్ స్టికర్స్ అంటుస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదనీ అవేదన వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో నాయకులూ కుంజా నాగిరెడ్డి ఉపాధి కూలీలు ప్రజలు పాల్గొన్నారు.




# కాలుష్యం కోరల్లో చిక్కుకున్న గోదావరి

ధవళేశ్వరం : ధవళేశ్వరం గ్రామంలో గోదావరి డెల్టా కాలువ చెంతనే ధవళేశ్వరం పంచాయతీ వారు యదేచ్ఛగా గోదావరి నది తీరాన డంపింగ్ యార్డ్ ల మార్చివేసి ధవళేశ్వరంలో ధవళేశ్వరం ఊరి చెత్తనంతా తీసుకు వచ్చి ఎదైచ్చక గోదావరి నది ఒడ్డున ట్రాక్టర్లతో డైరెక్ట్ గా గోదావరిలోకి డంపింగ్ చేస్తున్నారు. కలెక్టర్ ఇలకాలోనే ఈ విధంగా జరుగుతున్న కనీసం డిపిఓ ఆఫీస్ పక్కనే ఉన్న బాధ్యత రహితంగా ధవళేశ్వరం పంచాయతీ వారు యదేచ్ఛగా కాలువ చెంతనే కిలోమీటర్ పొడవునా చెత్త డంపింగ్ చేస్తూ ప్రోక్లైన్లతో ఆ డంపింగ్ చేసిన చెత్తనంతా గోదావరిలోకి నెట్టేస్తూ రాత్రుళ్ళు నిప్పు పెట్టి వెళ్ళిపోతున్నారు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసుకొచ్చి వేయడం వలన ఆ ప్రాంతమంతా దుర్వాసన రావడంతో పాటు పారిశుద్ధ్య కార్మికులు నిప్పు పెట్టడంతో ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలతో కూడిన పొగ పీల్చిడం వలన కాలుష్య కొరలో రహదారి మీద వెళ్తున్న వాహనదారులకు ఆ చుట్టూ ఉన్న పొగ విపరీతంగా కమ్మేయ డంతో యాక్సిడెంట్లు నిత్యం జరుగుతూనే ఉన్న పట్టించుకున్న పాపాన్న పోవట్లేదు అంతేకాకుండా సమీపంలోనే ఉన్న గవర్నమెంట్ బాలుర్ హై స్కూల్ విద్యార్థులు టీచర్స్ ఆ కాలుష్యంతో కూడిన గాలిని పిలుస్తూ కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. దీనిపైన అధికారులు చర్యలు తీసుకొని చెత్తను డంపింగ్ యార్డ్ లో వేసేలా చర్యలు తీసుకుని పరిష్కరించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.



# వరికి మొగి పురుగు గండం



కరీంనగర్ :యాసంగి వరిసాగుపై రైతులు పెట్టుకున్న ఆశలు నీరుగారిపోతున్నాయి. మొగి పురుగు (కాండం తొలిచే పురుగు) వరి పైరును ఎదగకుండా చేయడమే కాకుండా వేర్లు కుళ్లి మొక్కలు ఎండిపోయేలా చేస్తోంది. దీంతో ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించిన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు సూచించిన మందులు చల్లినా, పిచికారి చేసినా ఫలితం లేకుండా పోవడంతో కొందరు రైతులు వరి పైరును తీసేసి మళ్లీ కొత్తగా నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో ఎకరాపై 12 నుంచి 13 వేల రూపాయల వరకు ఖర్చు చేసి ఉన్నందున మరికొందరు రైతులు కొత్తగా మళ్లీ పెట్టుబడి పెట్టే స్థితి లేక ఉన్న పైరును మందులతో దక్కించుకునే ప్రయత్నిస్తున్నారు. జిల్లాలో యాసంగిలో ఇప్పటికే రైతులు 2,00,478 ఎకరాలలో వరి నాట్లు వేశారు. ఒక్కో ఎకరాపై దుక్కి దున్నిన నాటి నుంచి మొదలుకొని నాట్లు వేసిన తర్వాత చల్లే మందు వరకు సుమారు 12 నుంచి 13 వేల రూపాయలు ఖర్చు చేశారు. మొగి పురుగు ఉధృతితో నాట్లు వేసిన పొలాలు ఎర్రబడి పోయి పిలకలు రావడం లేదు. ఎన్ని క్రిమిసంహారక మందులు పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. డిసెంబరులో నాటు వేసిన పొలాల్లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నది. వానాకాలంలో మొగి పురుగుల కారణంగా వరిలో తెల్లకంకి ఏర్పడి సగానికి సగం దిగుబడి తగ్గిపోయింది. యాసంగిలో నాట్లు వేసేందుకు ఎక్కువ సమయం లేకపోవడంతో నవంబరు మొదటి వారంలో నార్లు పోసి డిసెంబరులో రైతులు ఎక్కువ మంది నాట్లు వేశారు. నారు దశలో రైతులు పురుగులను గమనించలేదు. ఆ పురుగు నాట్ల తర్వాత ఉధృతి చెంది పైరును నష్టపరుస్తోంది. ప్రభావశీలమైన సింథటిక్ పెరిథ్రయిడ్స్ కూడా పురుగుల ఉధృతిని అరికట్టడం లేదు. వ్యవసాయశాఖ సూచనల మేరకు రైతులు 3జీ, 4జీ గుళికలను ఎకరానికి వెయ్యి నుంచి 1200 రూపాయలు ఖర్చు చేసి పొలాల్లో చల్లారు. మొగి పురుగు చావకపోవడంతో తిరిగి క్లోరో ఫైరిఫాస్, లమ్డా సైలోథ్రిన్ క్రిమిసంహారక మందులను మరో 750 రూపాయలు వెచ్చించి స్ప్రే చేసినా ఫలితం లేకుండా పోతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జింక్ లోపం కూడా తోడవడంతో మొగి పురుగు ఉధృతి చెందుతుందని భావించి రైతులు జింక్ మందులు స్ప్రే చేశారు. మొగి పురుగు కారణంగా ఒక్కో ఎకరానికి 3 వేల నుంచి 3500 రూపాయల వరకు ఎరువులు, క్రిమిసంహారక మందులకు వెచ్చించాల్సి వస్తున్నది. దీంతో పలువురు రైతులు దిగుబడి తగ్గిపోతుందేమోనని ఆందోళన చెంది నాట్లు వేసిన పొలాలను చెడగొట్టి మళ్లీ నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు కూడా యాసంగిలో వరి పిలక దశలో మొగి పురుగు(కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అందుకోసం సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడంతో రైతులు ఈ సీజన్‌లో పంట నష్టం తప్పదేమోననే ఆందోళనకు గురవుతున్నారు.

# మెరుగైన వైద్యం మరింత చేరువగా..

ఖమ్మం : ఉమ్మడిజిల్లా ప్రజలకు జిల్లా ఆసుపత్రి లో కార్పొరేట్ స్థాయి వైద్యం మరింత చేరువవనుంది. మెడికల్ కళాశాల ఏర్పాటు నేపథ్యం లోనే జిల్లా సర్వజన ఆస్పత్రికి అన్ని హంగులు సమకూరుతున్నాయి. రోజుకి 2వేల మంది రోగులు, 200 నుంచి 300 వరకు ఇనపేషంట్లు ఉండే ఖమ్మం ఆస్పత్రి రాష్ట్ర వ్యాప్తంగా వైద్యసేవల్లో మంచి గుర్తింపు పొందుతోంది. ఈ నేపథ్యంలో రూ.కోట్ల విలువైన అత్యాధునిక యంత్ర సామగ్రిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సర్కారు అన్ని సౌకర్యాలను సమకూర్చుతుంటే వైద్యులు ఆరోగ్య సిబ్బంది శక్తి వంచన లేకుండా వైద్య పరీక్షలు అందిస్తున్నారు. ఇప్పటికే రూ. 7కోట్లతో క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి రాగా.. మోకీలు ఆపరేషన్లు, క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు, రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కంటి ఆపరేషన్లకు అవసరమైన ప్యాకో మిషన ఇప్పటి వరకు అందుబాటులో లేకపోయింది. దీంతో కంటి ఆపరేషన్లు రోజుకు 4 నుంచి 5 మాత్రమే జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో జిల్లా జనరల్ ఆస్పత్రికి సర్కారు రూ. 24లక్షలతో ప్యాకో మిషనను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో క్యాటరాక్ట్ ఆపరేషన్లు రోజులో కనీసం 20 నుంచి 25 వరకు చేసే ఆస్కారం ఉంటుంది. దీనికి కూడా మంత్రి హరీశరావు ప్రారంభించనున్నారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఇక నుంచి మోకీలు ఆపరేషన్లు కూడా నిర్వహించనున్నారు. ఇప్పటి అడపాదడపా నిర్వహిస్తున్నా ఈ ఆపరేషన కోసం ప్రత్యేకంగా థియేటర్ లేకపోవడంతో వైద్యు లు, సర్జన్లు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రూ. 20లక్షలతో ఆధునిక ఆపరేషన థేయేటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి అనుసంధానంగా రూ. 25లక్షలతో లిఫ్ట్‌ను కూడా జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ఈ థియేటర్ అందుబాటులోకి వస్తే మోకీలు ఆపరేషన్లతో పాటు న్యూరో సర్జరీలు కూడా చేయనున్నారు. ఆస్పత్రిలో



రూ. 75లక్షలతో రేడియాలజీ సర్వీసెస్ విభాగానికి భవన నిర్మాణం పూర్తి చేసుకుంది. టీఎసఎంఐడీసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేశారు. వీటిలో ఎంఆర్ఐ, సీటీ స్కాన, ఎక్స్‌రే ప్లాటు, 2డీ ఎకో ఇలా అన్ని రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇది అందుబాటులోకి వస్తే గర్భిణులకు అత్యవసరాలకు వచ్చే రోగులకు వివిధ విభాగాలకు తిరగకుండా ఒకే చోట అన్ని సదుపాయాలు కలగనున్నాయి. ఈ భవనాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశరావు ఈనెల 24న ప్రారంభించనున్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో సర్కారు ప్రజలకు మరింత ప్రచారం కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఆరు పడకలతో కీమోథెరపీ వార్డును సిద్ధం చేస్తోంది. ఇక్కడ క్యాన్సర్‌కు సంబందించిన ఉచిత వైద్య పరీక్షలతో పాటు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా చికిత్సలు అందించనున్నారు. ఇప్పటికే ప్యాలియేటివ్ కేర్ వార్డులో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను అందిస్తున్నారు. అయితే హైదరాబాద్ లాంటి మహానగరాలకు వెళ్లాల్సిన పనిలేకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులతో పాటు కీమోథెరపీని ఇక్కడే నిర్వహించనున్నారు. దీనికోసం ఐసీయూ వార్డును సిద్ధం చేస్తున్నారు. ఫర్నిచర్ ఇతర పరికరాలన్నీ సమకూర్చారు. ఇంకా గామారేడియేషన మిషన రావాల్సి ఉంది.

# ఐటీ పార్కులో విదేశీ కంపెనీలు

మహబూబ్‌నగర్, : మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి వద్ద వచ్చే నెల ఆరో తేదీన ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు ప్రారంభించనున్న పాలమూరు ఐటీ పార్కులో అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాకు చెందిన ఐటీ కంపెనీలు అదేరోజు తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దివిటిపల్లి వద్ద నిర్మించిన ఐదంతస్తుల ఐటీ టవర్ ప్రారంభోత్సవ నేపథ్యంలో కలెక్టర్ జి.రవినాయక్‌తో కలిసి మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దివిటిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఈద్గాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ టవర్ వద్ద మీడియాతో, ఎదిర వద్ద జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. పండుగ వాతావరణంలో ఐటీ టవర్ ప్రారంభిస్తామని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 14 లక్షల మంది వలసలు వెళ్లిన పాలమూరు జిల్లాలో నేడు ఐటీ, ఎనర్జీ పార్కుల ఏర్పాటుతో ఇక్కడే కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలను భారీగా స్థానిక యువతకు కల్పించనున్నట్లు చెప్పారు. ఇతర దేశాల్లో



స్థిరపడిన పాలమూరు యువత కూడా ఇక్కడే మంచి వేతనాలు పొందేలా కంపెనీలు వస్తున్నాయన్నారు. పాలమూరుకు చెందిన విదేశాల్లో స్థిరపడిన వారు ఇక్కడ ఐటీ కంపెనీల ఏర్పాటుకు ముందుకొస్తున్నారని తెలిపారు. ఎదిర, దివిటిపల్లి యువతకు వారి విద్యార్హతలకు అనుగుణంగా ఇక్కడి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సీతారామారావు, మునిసిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రవి, మార్కెట్ చైర్మన్ రహమాన్ పాల్గొన్నారు.

# తుది దశకు బస్టాండ్ నిర్మాణం



గద్వాల: జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. గతంలో ఉన్న పాత బస్టాండ్‌లో తొమ్మిది ప్లాట్‌ఫాంలు ఉండేవి. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ప్రయాణికుల రద్దీ ఎక్కువైంది. బస్సుల సంఖ్య కూడా పెరిగింది. బస్టాండ్ కూడా శిథిలావస్థకు చేరింది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ముందుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టాలని అనుకున్నారు. కానీ ప్లాట్‌ఫాంల సంఖ్యను 15కు పెంచ డంతో పాటు ప్రయాణికులు వేచి ఉండేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని, దుకాణాల సంఖ్యను ఆరు నుంచి తొమ్మి దికి పెంచాలని, క్యాంటిన్ వైశాల్యాన్ని విస్తరించాలని నిర్ణయించారు. మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా అంచనా వ్యయాన్ని నాలుగు కోట్ల రూపాయలకు పెంచారు. పనులు చేపట్టేం దుకు పాతబస్టాండ్‌ను కూల్చివేశారు. అప్పటివరకు ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ ఆవరణలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పనులు ప్రారంభమయ్యాయి. 2022 డిసెంబరు చివరి నాటికి కొత్త బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభిం చాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గడువు పూర్తయినా పనులు ఇంకా పూర్తి కాలేదు. కొత్త బస్టాండ్ ఏర్పాటు కోసం కూల్చి వేసిన పాత బస్టాండ్‌ను 38 ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పటివరకు ఉన్న బస్టాండ్ ప్రయాణికుల అవసరాలకు సరిపోక పోవడంతో, అప్పటి ఎమ్మెల్యే డీకే సమరసిం హారెడ్డి చొరవతో కొత్త బస్టాండ్ నిర్మించాలని నిర్ణయిం చారు. బస్టాండ్‌తో పాటు డిపో నిర్మాణానికి 1980 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్య చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఐదేళ్ల తర్వాత 1985లో అప్పటి ఏపీఎస్ ఆర్టీసీ గోల్కొండ రీజియన్ చైర్మన్ టి.చంద్రశేఖర్ చేతుల మీదుగా అప్పటి ఎమ్మెల్యే ఉప్పల గోపాల్ రెడ్డి సారథ్యంలో కొత్త బస్టాండ్‌తో పాటు, నాలుగు బస్సులతో డిపోను ప్రారంభించారు. కాలక్రమంలో బస్సుల సంఖ్య వంద దాటిపోయింది. డిపో పరిధిలో మార్గాలు, ప్రయాణికుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. దీనికి తోడు బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో కొత్త బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన కలెక్టరేట్ భవనం, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని మే నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీ దుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అదే సమయంలో కొత్త బస్టాండ్‌ను కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే యోచిస్తున్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా ఇటీవల ఆయన బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, నెలలోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఫ్లోరింగ్, విద్యుత్ వైరింగ్, దుకాణాలకు షట్టర్లు బిగించే పనులు కొనసాగుతున్నాయి.

# పచ్చదనం హరీ.. పట్టించుకునే వారేరీ?



వేములవాడ:రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పచ్చదనం పెంపునకు కృషి చేస్తుంటే కొందరు పెరిగిన చెట్లను హరించి వేస్తున్నారు. బైపాస్ రహదారుల వెంబడి రోజుకో చోట ఏపుగా పెరిగిన చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. ఇదంతా మున్సిపల్ అధికారుల కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. ఇందులో భాగంగా రహదారులను, కూడళ్లను అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయి. వేములవాడ మొదటి, రెండో బైపాస్ రహదారులను అభివృద్ధి చేసి రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. నాలుగేళ్ల క్రితం అటవీశాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో బైపాస్ రహదారుల వెంబడి, నంది కమాన్ నుంచి తిప్పాపూర్ వరకు ఇరువైపులా వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు, పూలచెట్లను, డివైడర్ల మధ్య దాదాపు పది వేల మొక్కలను నాటి సంరక్షించారు. అనంతరం ఆ మొక్కల బాధ్యతలను మున్సిపల్ అధికారులకు అప్పగించారు. అవి ఏపుగా పెరిగి రహదారులకు పచ్చదనాన్ని పంచడంతో పాటు ఆకర్షణగా నిలుస్తున్నాయి. అలాంటి పచ్చని చెట్లు రోజు రోజుకు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. బైపాస్ రహదారుల వెంబడి నూతనంగా ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్న కొందరు ఇంటి యజమానులు పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికేస్తున్నారు. రెండేళ్లుగా వేములవాడలోని బైపాస్ రహదారుల వెంబడి పెద్ద ఎత్తున దుకాణాల సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు జరిగిన ప్రాంతాల్లో క్రమంగా పచ్చదనం కనుమరుగవుతోంది. ముందుగా చెట్ల కొమ్మలను నరికి వేస్తూ కొన్ని రోజుల విరామం అనంతరం రాత్రికి రాత్రి చెట్లను పూర్తిగా తొలగిస్తూ తమ భవనాల ముందు చదును చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బైపాస్ రహదారికి ఇరువైపులా మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బైపాస్ రహదారుల వెంబడి భవన నిర్మాణదారులు చెట్లను తొలగిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. చెట్లు తొలగించిన వారిని గుర్తించి జరిమానా విధిస్తాం.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను దీవించండి

**- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ**

అచ్చంపేట,: తెలంగాణ ప్రజల ఆక్షాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి ఓటు ద్వారా మద్దతు తెలిపి దీవించాలని డీసీసీ అధ్యక్షుడు డా క్టర్ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హాత్‌సే హాత్ జోడోయాత్రలో భాగంగా ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామంలో చివరిరోజు ప్రజల తో మమేకమై వరంగల్ డిక్లరే షన్‌ను ప్రజలకు వివరించారు. ఎనిమిదేళ్లుగా ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే ఇప్పుడు మరో సారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నా రు. పెనిమిళ్ల, పరిసరాల గ్రామాలకు కేఎల్ఐ ద్వా రా నీళ్లు అందిస్తామని ఆగమేఘాల మీద శిలా ఫలకం వేసి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేద న్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెం టనే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, మ హిళలకు రూ. 500లకు సిలిండర్, అర్హులై స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి రూ.ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 5లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు విజేందర్‌రెడ్డి, జాల ము త్యాలు, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని, మోసపూరిత బీఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ నా గర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా క్టర్ వంశీకృష్ణ



అన్నారు. మండలంలోని వెల్టూరు స్టేజీ వద్ద వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభు త్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక మోసాలను ఎండగట్టాలన్నారు. ఉప్పునుంతల మండలం లోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నుంచి సుమారు 80 మం ది డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. వీరికి వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, తదితరులున్నారు.

## రోగులు వస్తున్నారు..

# సదుపాయాలు కల్పించండి..



ఖమ్మం :మహబూబాబాద్ జిల్లా ఉప్పెరగూడేనికి చెందిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. తల నుదుటి ఎముకలు విరిగి మెదడులోకి చొచ్చుకెళ్లడంతో అచేతన స్థితికి చేరారు. ఖమ్మం ప్రభుత్వ వైద్యులు అతనికి డీకంప్రెసివ్ కానియెక్టమీ ఎవాక్యువేషన్ చికిత్స అందించారు. విరిగిపోయిన ఎముకల స్థానంలో కృత్రిమ ఎముకలు అమర్చారు. శస్త్ర చికిత్స జరిగిన తొమ్మిది రోజుల్లోనే రోగి పూర్తిగా కోలుకొని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ఖమ్మం జిల్లా ఆస్పత్రిలోని న్యూరో(నరాల) విభాగానికి రోగులు పోటెత్తుతున్నారు. 2021, జూన్‌లో ప్రారంభమైన ఈ విభాగంలో పలు రకాల నరాల సమస్యలు, ప్రమాద బాధితులకు చికిత్స అందిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది రోగులు ఇక్కడ చికిత్స పొందుతున్నారు. అనేక అత్యవసర కేసులకు వైద్యులు పరిష్కారం చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్ని రకాల సదుపాయాలు, పరికరాలు అందుబాటులో లేకపోవడంతో కొన్ని కేసులను హైదరాబాదుకు రిఫర్ చేస్తున్నారు. ఖరీదైన న్యూరో ప్రత్యేక సేవలను ప్రవేశపెట్టినా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులను సమకూరిస్తే అన్ని రకాల కేసులకు ఇక్కడ వైద్యం లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం 10 పడకలతో ఐసీయూ అందుబాటులో ఉంది. దీన్ని మరింత విస్తరించాల్సి ఉంది. న్యూరో విభాగాన్ని బ్రెయిన్ క్యాన్సర్, వెన్నుపూస సమస్య, పక్షవాతం, మెదడులో రక్తం గడ్డకట్టడం, ట్యూమర్, సర్వైకల్ వంటి అనేక రకాల జబ్బులతో బాధపడుతున్న వారు సంప్రదిస్తున్నారు. ప్రతి నెలా దాదాపు 30-40 క్లిష్టతర కేసులు నమోదవుతున్నాయి. కానీ ఓపీ, ఐపీ విభాగాల్లో వైద్యుల సంఖ్య తగిన స్థాయిలో లేదు. ప్రస్తుతం ఒప్పంద పద్ధతిలో ఒక్కొక్కరే శస్త్ర చికిత్స నిపుణులు, మత్తు వైద్య నిపుణులు పనిచేస్తున్నారు. అవకాశం ఉన్న మేరకు వైద్యం అందిస్తున్నా అనేక కేసులను రాజధానికి తరలించాల్సిన పరిస్థితి. ముఖ్యంగా శస్త్ర చికిత్స విభాగాన్ని తక్షణం అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ముఖ్య పరికరాలు లేకపోవడంతో సంబంధిత చికిత్సలు చేయడం సాధ్యం కావటం లేదు.

# సంపన్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు:టీడీపీ



చారకొండ: 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిందని, ఎనిమి దేళ్లలో ఎనిమిది వేల మంది రైతుల ఆత్మ హత్యలు ప్రభుత్వ వైఫల్యాలకు పరాకాష్ట అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్జర్వర్ ఐలయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తుంగ మోపతయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి ఐలయ్యయాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు రాములు హాజరై, టీడీపీ జెండాను ఎగురవేశారు. ఈ సం దర్భంగా వారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిం చారు. అనంతరం వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో చారకొండ, ఉప్పునుంతల మండ లాల టీడీపీ అధ్యక్షులు సండూరి శ్రీనివాసులు గౌడ్, కాశన్న, ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాసులు, నాయకులు వెంకటరమణ తదితరులున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**